

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.4 ; కనిష్ఠం 19.6



కామారెడ్డి
జిల్లా వార్తలు
3
సోమవారం 9 సెప్టెంబరు 2024

## చుక్కాపూర్ ఆలయంలో సుదర్శన నరసింహ హోమం

మాచారెడ్డి, సెప్టెంబరు 8: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన నరసింహ హోమంను ఆదివారం నిర్వహించారు. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట మొదలగు జిల్లాల నుంచి వచ్చిన సుమారు 10 జంటలతో అత్యంత వైభవంగా ఈ హోమాన్ని నిర్వహించారు. హోమం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీధర్‌రావు, జూనియర్ అసిస్టెంట్‌లు సంతోష్‌కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





## నామినేటెడ్ పదవుల కోసం..
# నిరీక్షణ!

కామారెడ్డి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): అధికార పార్టీ కాంగ్రెస్‌లో నామినేట్ పోస్టుల కోసం ఆశావహులకు నిరీక్షణ తప్పడం లేదు. గత నెల రోజుల కిందటే నామినేట్ పదవులను భర్తీ చేస్తామని ఆ పార్టీ అధిష్ఠానం పలుమార్లు ప్రస్తవించినప్పటికీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఆశావహుల్లో నిరుత్సాహం నెలకొంటుంది. ఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రెండు మార్కెట్ కమిటీలు మినహాయిస్తే కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో నామినేట్ పోస్టులు భర్తీ కాలేదు. జిల్లా, మండల స్థాయిలోని మార్కెట్, ఆలయ కమిటీలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీలు ఖాళీగా ఉన్నందున ఆ పదవులను దక్కించుకునేందుకు కాంగ్రెస్‌లోని పలువురు నేతల మధ్య పోటీ నెలకొంటుంది. అయితే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆ లోపే నామినేటెడ్ పదవులను కేటాయించే పనిలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా నామినేట్ పదవుల భర్తీకి ఆ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు నేతలు నామినేటెడ్ పదవుల కోసం ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కష్టపడిన వారంతా నామినేట్ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల్లో చాలా మంది ముఖ్యనేతలు ఉన్నారు. వీరంతా నామినేట్ పదవులను ఆశిస్తున్నారు.

### నామినేట్ పదవుల కోసం పోటీ

దశాబ్ద కాలంగా అధికారంలో లేక పదవులు పొందలేక, పనులు చేయలేక అవస్థలు పడ్డ కాంగ్రెస్ పార్టీలోని ద్వితీయశ్రేణి నేతలు జిల్లా, మండల స్థాయి నామినేట్ పోస్టులు ఆశలు రేకెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నేతలను జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వివిధ సంస్థల్లో నామినేట్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రధానంగా జిల్లాలోని మార్కెట్ కమిటీ, దేవాదాయ కమిటీలపై ఆశావహులు కన్నేశారు. ఈ పదవులకు కాంగ్రెస్ ముఖ్యనేతల మధ్య పోటీ నెలకొంటుంది. జిల్లాలో 10 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఇందులో రెండు మార్కెట్ కమిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీల పదవుల కోసం ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో దానిలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్‌లను నియమించాల్సి ఉంటుంది. అంటే ఒక్కో మార్కెట్ కమిటీలో 14 మందికి అవకాశం దక్కనుంది. కామారెడ్డి నియోజకవర్గంలో కామారెడ్డి, భిక్కనూర్ మార్కెట్ కమిటీలు ఉండగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గంలో బాన్సువాడ, బీర్కూర్, జుక్కల్ నియోజకవర్గంలో పిట్లం, మద్నూర్, బిచ్కుంద మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీల్లో పదవులను భర్తీ చేస్తే కాంగ్రెస్‌లోని వంద మందికి పైగా పదవులు పొందే అవకాశం ఉంది.

- ఊరిస్తున్న నామినేటెడ్ పదవులు
- పూర్తిస్థాయిలో భర్తీ చేయని మార్కెట్, ఆలయ కమిటీలు
- పదవుల కోసం ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న ఆశావహులు
- పనిచేసే వారికే అవకాశం అంటున్న అధిష్ఠానం


వీటితో పాటు జిల్లాలోని పలు ఆలయ కమిటీలను నామినేట్ చేయనున్నారు. చైర్మన్‌తో పాటు డైరెక్టర్‌లు ఉంటారు.

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి కామారెడ్డి, జుక్కల్ నుంచి పోటీ


జిల్లాలో నామినేట్ పదవులలో ముఖ్యమైనది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్. ఈ పదవికి జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుండడంతో ఈ పదవికి తీవ్ర పోటీ నెలకొంటుంది. అయితే కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల నుంచి పలువురు కాంగ్రెస్ నేతలు గ్రంథాలయ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. కామారెడ్డిలో మొదటి నుంచి పార్టీని నమ్ముకుని కష్టనష్టాల్లో పార్టీకి అండగా నిలిచిన వారికి చైర్మన్ పదవి అందించనున్నట్లు తెలుస్తోంది. గ్రంథాలయాలు, విద్యాశాఖపైన పూర్తిస్థాయి పట్టు ఉన్న నాయకుల పేర్లు ప్రధానంగా వినిపిస్తుండగా వారికే అవకాశం ఇస్తే నిరుద్యోగులకు సరైన న్యాయం చేసిన వాళ్లం అవుతామనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. జుక్కల్ నియోజకవర్గం నుంచి సైతం మండల స్థాయి నాయకుల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవితో పాటు పాలకవర్గంలోని డైరెక్టర్‌ల నియామకం సైతం చేపట్టనున్నారు.

### ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహులు

నామినేట్ పదవులు ఎవరికి ఇవ్వాలనే అంశం స్థానిక ఎమ్మెల్యే పరిధిలో ఉండడంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు టచ్‌లో ఉంటూ తమ కోరికలను వారికి వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమను ఎమ్మెల్యేగా గెలిపించడంలో కృషి చేసిన వారికి, తొమ్మిదేళ్లుగా పార్టీని నమ్ముకుని గత ప్రభుత్వంపై పోరాడిన వారికే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించే యోచనలో ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, నాయకులు సైతం వెన్నంటి ఉంటూ పార్టీ కోసం కృషి చేసిన వారికి పదవులు అందించేలా కృషి చేస్తున్నారు.



# కొలువైన గణపయ్య




కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 8: వినాయక చవితి సందర్భంగా శనివారం జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై.. అంటూ గణనాథుని స్మరణతో చిన్నా పెద్ద అంతా కలిసి గణేష్ ప్రతిమలను పట్టణంలో పలు ప్రాంతాల్లో భారీ సెట్టింగ్‌లు వేసి గణనాథులను ప్రతిష్ఠించారు. ఈ ఏడాది అన్ని వార్డుల్లో పదుల సంఖ్యలలో గణనాథులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పిండి వంటలను స్వామి వారికి నైవేద్యంగా అర్పించారు. పట్టణంలో ఆయా మండపాల ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రతీ ఏడాది లాగానే పండుగ ప్రారంభం రోజు ఉదయం నుంచి రాత్రి వరకు బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుళ్ల మధ్య చిన్నా పెద్ద అంతా కలిసి నృత్యాలు చేస్తూ వినాయకులను ఊరేగించి అందంగా అలంకరించిన మండపాలలో ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి భారీ సెట్టింగ్‌లతో సిరిసిల్లా రోడ్డు, సుభాష్‌రోడ్డు, తిలక్‌రోడ్డు, స్టేషన్‌రోడ్డు లాంటి ప్రధాన రహదారులతో పాటు అంతర్గతరోడ్లలో సైతం భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నేతలు పూజలు నిర్వహించారు.

- ఆడంబరంగా ప్రారంభమైన నవరాత్రులు
- పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్న ప్రజలు
- భగ్గుమన్న పూజ సామగ్రి ధరలు

### భగ్గుమన్న పూజా సామగ్రి ధరలు

ఈ ఏడాది పూజ సామగ్రి ధరలు భగ్గుమన్నాయని ప్రజలు పేర్కొన్నారు. వినాయకుడి పూజలో భాగంగా ఉపయోగించే పూలు, పండ్లు, ఆకులు రోజు వారికంటే ఎక్కువ ధరలతో కొందరు వ్యాపారులు అమ్మకాలు జరిపారని, పూజ సామగ్రి సైతం గతంలో కంటే రేట్లు పెరిగిపోయాయని ఉన్నదాంట్లో సామగ్రి కొనుగోలు చేసి వినాయక చవితి పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నామని తెలిపారు.







## మంజీరా నీటితో ముంపునకు గురవుతున్న వరి పంటలు

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 8: మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో మంజీరా నది పరివాహక ప్రాంతంకు చెందిన మండలంలోని పలు గ్రామాల వరి పంటలు ముంపునకు గురవుతున్నాయి. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేస్తుండటంతో పోచారం ప్రాజెక్టు కట్టపై నుంచి వరద నీరు అలుగు పారుతుండటంతో ఈ వరద నీరు మంజీరా నదిలో కలుస్తుండటంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో మండలంలోని నాగిరెడ్డిపేట, చినూర్, వెంకంపల్లి గ్రామ శివారులోని పలువురు రైతుల వరి పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరద గేట్లు ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నప్పటికీ మంజీరా నదిలో నీటి ప్రవాహం ఏ మాత్రం తగ్గడం లేదని దీంతో పంటలు ముంపునకు గురవుతున్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 39 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి సుమారు 39 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టు మరిన్ని గేట్లను ఎత్తి మరింత ఎక్కువగా దిగువకు నీటిని విడుదల చేసి మండలంలో వరి పంటలు ముంపునకు గురి కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## ప్రాజెక్టులపై..
# పర్యాటకుల సందడి

నిజాంసాగర్, సెప్టెంబరు 8: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు ఉధృతంగా వస్తూనే ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి క్రమేపీ వరద నీరు వచ్చి చేరుతూ ఉండటంతో దిగువకు నీటి పారుదల శాఖ అధికారులు 39వేల క్యూసెక్కుల వరద నీటిని వీఆర్ నెంబర్ నాలుగులోని ఐదు గేట్లు ఎత్తి ఆదివారం మంజీరా నదిలోనికి నీటిని వదిలేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి 39 వేల క్యూసెక్కుల నీరు వస్తూ ఉండటంతో వీఆర్ నెంబర్ నాలుగులోని 2, 3, 6, 8, 10 వరద గేట్లు ఎత్తి నీటిని మంజీరాలోకి వదిలి వేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో పూర్తి నీటి సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.96 అడుగుల నీటి సామర్థ్యాన్ని నిల్వ చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 17.252 టీఎంసీల నీటిని నిల్వ చేస్తూ మిగతా నీటిని మంజీరాలోనికి వదిలేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారి తెలిపారు.



నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద పర్యాటకులు

### సాగర్ ప్రాజెక్టుపైన కిటకిటలాడిన పర్యాటకులు

నిజాంసాగర్ ప్రాజెక్టు నిండు జలాలతో దర్శనమిస్తూనే ఉంది. దీంతో జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర రాజధానితో పాటు కర్నాటక, మహారాష్ట్ర, సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన పర్యాటకులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. సుల్తాన్‌నగర్ నుంచి రోడ్డు వెంట పర్యాటకులు వచ్చిపోతున్నారు. రెండు రోజులుగా నిజాంసాగర్ ప్రాజెక్టుపైన పర్యాటకులను పోలీసులు అనుమతించలేకపోయారు. నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శనార్థం కోసం వచ్చిన పర్యాటకులకు నిరాశగానే మిగిలింది. శనివారం వినాయక చవితి కావడంతో, ఆదివారం పర్యాటకులు నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి నీటి నిల్వలను ఆస్వాదించి కేరింతలు వేశారు. వీఆర్ నెంబర్ 5లోని ఐదు గేట్లను ఎత్తివేయడంతో దిగువకు వెళుతున్న నీటిని చూసి పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గార్డెన్‌లో ప్రాచీన కట్టడాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. పర్యాటకులు నిజాంసాగర్ చూసి కేరింతలు వేయడమే కాకుండా సెల్ఫీలు దిగుతూ సంతోషంలో మునిగిపోయారు. నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన ప్రమాదకరంగా ఉన్నప్పటికీ పర్యాటకులు లెక్క చేయకుండా కిందికి దిగి నీటిని ఆస్వాదిస్తున్నారు. గత వారం రోజులుగా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతూ ఉండటంతో పర్యాటకులు ఆనందంలో మునిగిపోవడమే కాకుండా అధిక సంఖ్యలో రావడం పట్ల పోలీసులకు ఇరిగేషన్ అధికారులకు తలనొప్పిగా మారింది.


- కొనసాగుతున్న నిజాంసాగర్ నీటి విడుదల
- పోచారం ప్రాజెక్టుపై సందడి చేసిన పర్యాటకులు

### ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే పోచారం

నిజాంసాగర్ ప్రాజెక్టును బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రాజెక్టుకు వచ్చే నీటి నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతంలో నుంచి వరద నీటిని నేరుగా వరద గేట్లు వదిలివేయాలని ఆయన అధికారులకు సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలను ఉభయ జిల్లాలోని రైతాంగానికి వర్షాకాలం, యాసంగి పంటలకు సరిపోను నీరు ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఆయన అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఆగస్టు, సెప్టెంబరు మాసంలో నిండ టం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### పోచారం ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి

**నాగిరెడ్డిపేట:** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు పొంగి పొర్లుతుండటంతో ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు పర్యాటకులు భారీగా తరలి వస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచే కాకుండా మెదక్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సైతం పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకులు భారీగా తరలివచ్చారు. ప్రాజెక్టు కట్టపై నుంచి వరద నీరు పొంగిపొర్లుతుండటంతో ఈ అపురూప దృశ్యం పర్యాటకులను ఎంతో కనువిందు చేస్తోంది. ప్రాజెక్టు అలుగు వద్ద పర్యాటకులు జలకాలాడుతూ సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.



పోచారం ప్రాజెక్టు వద్ద..


# కొలువుదీరిన గణనాథులు..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా భక్తులు శనివారం ఆయా మండపాల్లో గణనాథుల ప్రతిమలను ప్రతిష్ఠించారు. వైభోపేతంగా కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్



నగరంలో రవితేజ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 63 ఫీట్ల మట్టి గణపతి



వినాయక్‌నగర్‌లో స్నేహ గణేష్ మండలి ఆధ్వర్యంలో..



రుద్రూర్‌లో..



నగరంలో..







కుక్కల దాడిలో గాయపడిన దృశ్యం

## కుక్కదాడిలో ఇద్దరికి గాయాలు

డొంకేశ్వర్, సెప్టెంబరు 8: కుక్కదాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డొంకేశ్వర్ మండలం దత్తాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో దుకాణంలో పని చేసుకుంటున్న సుధారాణిని గాయపరిచింది. తరువాత ఇంట్లో పనులు చేసుకుంటున్న సమయంలో అదే కుక్క హీరాబాయి గాయపరిచి తప్పించుకుని పక్కనే ఉన్న మక్క చేనులోకి వెళ్లింది. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. అధికారులు స్పందించి వెంటనే కుక్కల బెడదను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఉమ్మడి జిల్లాలో రెండు రోజులు వర్షాలు

ఖిల్లా, సెప్టెంబరు 8: రానున్న రెండు రోజుల్లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో తేలికపాటి నుండి మోస్తాదు వర్షాలు పడనున్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీలక్ష్మిలు ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీన నిజామాబాద్, కామారెడ్డిలో తేలిక పాటి నుండి మోస్తాదు వర్షాలు పడతాయని, 9వ తేదీన కూడా వర్షాలు పడే సూచనలు ఉన్నాయని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 10, 11, 12 తేదీల్లో కూడా ఉమ్మడి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడిగా మోహన్

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 8: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నూతన జిల్లా అధ్యక్షుడిగా మోహన్ (తల్వేద జెడ్పీహెచ్‌ఎస్) ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజభాను, రాజగంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నరేష్ (సుద్దపల్లి జెడ్పీహెచ్‌ఎస్), కోశాధికారిగా దృపతికుమార్ (గుత్ప జెడ్పీహెచ్‌ఎస్)లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ 2024-26 వరకు ప్రధానోపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు. ఎన్నికల అధికారులుగా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు లింగం, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్‌లు వ్యవహరించారు. మొత్తం 150 మంది ప్రధానోపాధ్యాయులు ఈ ఎన్నికలకు హాజరైనట్లు రాష్ట్ర కమిటీ కోశాధికారి తుకారాం తెలిపారు. తమ ప్రాతినిధ్యంతోనే బడులకు ఉచిత విద్యుత్, పారిశుద్ధ్య కార్మికుల నియామకం జరిగినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెల్లడించారు.

## ‘నష్ట పరిహారం చెల్లించాలి’

పెద్దబజార్, సెప్టెంబరు 8: భారీ వరదల వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల మూలంగా పొలాల్లో నీరు నిలిచి వేసిన పంట కూలిపోయే పరిస్థితి వచ్చిందని ఫలితంగా రైతులు నష్టపోతున్నారని అన్నారు. అనేక చోట్ల కల్వర్టులు తెగిపోయి రోడ్లు కోతలకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వర్షాకాలం మూలంగా పాత ఇండ్లు కూలిపోయి పేదలు ఉన్న గూడు చెదిరిపోవడంతో రోడ్డున పడ్డారని అన్నారు. అకాల వర్షాలతో వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు చేరి పంట పొలాలు దెబ్బతిన్నాయని వాటిని సరిచేయడానికి కావాల్సిన ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందించాలని అన్నారు. నిరుపేదలను, ఇండ్లు కూలిన వారికి నిత్యవసర సరుకులను అందజేయాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దివెంకట్రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య పరిశోధనల్లో ఆణి'ముత్యం'



మాట్లాడుతున్న వేములపల్లి వెంకటరామయ్య

పెద్దబజార్, సెప్టెంబరు 8: సాహిత్య పరిశోధనల్లో ఆణిముత్యం చిరస్మరణీయుడు డాక్టర్ ముత్యం అని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు వేముపల్లి వెంకటరామయ్య అన్నారు. ఆదివారం వినాయక్‌నగర్‌లోగల బస్వాగార్డెన్‌లో డాక్టర్ కె.ముత్యం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ముత్యం శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం, సర్వదేవభట్ల, రామనాథం, సుబ్బారావు ప్రాణిగ్రహి జీవిత చరిత్ర, చిందుల ఎల్లమ్మ, తెలంగాణ శాస్త్రాలు, పిండిప్రోలు లాంటి అనేక పుస్తకాలను భవిష్యత్తు తరాల కోసం ప్రచురించి అందించారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడిగా గెలుపొందిన వ్యక్తి అని ప్రజాసమస్యలపై అనేక ప్రజాపోరాటాలు చేసిన వ్యక్తి, మార్క్సిస్టు దృక్పథంతో అనేక పుస్తకాలు రచించారని అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉద్యమ సాహిత్య పరిశోధన జీవితంగా బతికిన వాడు ముత్యం అని అన్నారు. ప్రజా దృక్పథంతో గతితార్కికంగా విశ్లేషించాడు. గొప్ప వివేచనతో గతాన్ని వర్తమానానికి అనువరించారని పరిశోధకుడిగా డాక్టర్ ముత్యంకు ఉత్తరాంధ్రకి పెనవేసుకొని ఉన్న బంధం విడదీయరానిదని అన్నారు. విప్లవ ఉద్యమ స్ఫూర్తితో ముత్యం చేసిన సాహిత్య, సాంస్కృతిక పరిశోధనలను కొనసాగిస్తూ అతను స్వాప్నించిన మానవీయ ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు మన అందించగల నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం కుమార్తె ప్రత్యూష జమిని, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు చలపతిరావు, మాజీ ప్రొఫెసర్ వినయ్‌రెడ్డి, భైరరాందాస్, న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య, దాసు, గౌతంకుమార్, పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, సూర్య శివాజీ, సరిత, ఎల్‌బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సామాజిక వర్గానికి చట్టసభల్లో రిజర్వేషన్ పెంచాలి

కోటగిరి,సెప్టెంబర్ 8: గౌడ సామాజిక వర్గానికి చట్ట సభలలో రిజర్వేషన్ మరింత పెంచాలని గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో గీత పనివారాల సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ బీసీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం హర్షనీయమన్నారు. రాబోయే రోజుల్లో గౌడ కులస్థులు రాజకీయంగా ఎదగాలని, బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు పెంచాలని, అప్పుడే బీసీలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శ్రీధర్, పండరి గౌడ్, రాజాగౌడ్, గంగాప్రసాద్, చరణ్, మల్లేష్, టీసీఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

నవీపేట,సెప్టెంబర్ 8: మండలంలోని మోకన్‌పల్లికి చెందిన గంధం ఇందిరా(42)అనే మహిళ ఆదివారం మధ్యాహ్నం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానిక మొగుళ్ల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో మృతదేహం సాయంత్రం బయటపడింది. ఆదివారం సాయంత్రం సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహిళ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

# వరద బాధితులకు 100 క్వింటాళ్ల బియ్యం పంపిణీ : బోధన్ ఎమ్మెల్యే



బోధన్ నుంచి వరద బాధితులకు 100క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తున్న దృశ్యం



నిజామాబాద్ నుంచి వరద బాధితుల కోసం బియ్యం లారీని తరలిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,సెప్టెంబర్ 8: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలకుతలమైన వరద బాధితులను ఆదుకునేందుకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తన సొంత నిధులతో 100క్వింటాళ్ల బియ్యాన్ని ఖమ్మం వరద బాధితుల సహాయార్థం ఆదివారం పంపించారని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో అధిక వర్షం వల్ల అనేక మంది నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మానవత్వ దృక్పదంతో 100క్వింటాళ్ల బియ్యాన్ని వరద బాధితులకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాషామొయినోద్దీన్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, కౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, డబ్బు, ఇమ్రాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, తలారి నవీన్, అంకు దామోదర్ రెడ్డి, ఆదినారాయణ, గడ్డం రమేష్, రామకృష్ణ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, సాంబిరెడ్డి, నాని, హరికాంత్ చారిలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

**నిజామాబాద్ అర్బన్:** ఖమ్మం వరద బాధితుల కోసం జిల్లా రైస్ మిల్లర్స్, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 టన్నుల బియ్యాన్ని పంపిణీకి తరలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ఆదుకునేందుకు తమవంతు సహాయంగా బియ్యం పింపంచడం జరుగుతుందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ బియ్యం లారీ కలెక్టరేట్ నుంచి ఖమ్మంకు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ గుప్త, సివిల్ సప్లై రమేష్, పాల్గొన్నారు.

## 'అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృతి పవిత్రమైంది'



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఏసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు8: ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా పవిత్రమైందని, విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించి వెలికి తీసేది ఉపాధ్యాయులేనని ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి అన్నారు. ఆదివారం పెర్కిట్‌లోని జీఆర్ గార్డెన్‌లో ఆర్మూర్ మండల ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 40మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇందుకు కారణంగా నిబద్ధత గల ఉపాధ్యాయులు ఉండడమేనన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జైసింహగౌడ్, జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, ఆర్మూర్ మండల ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భరత్‌చంద్ర మల్లయ్య, ప్రవీన్, కోశాధికారి వేణు, మానస గణేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట కాంతి గంగారెడ్డి, బాషితసుందర్, ప్రకాష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.


## నవీపేటలో బైక్ చోరీ

నవీపేట,సెప్టెంబర్ 8: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం బైక్ చోరీకి గురైందని ఎస్‌ఐ వినయ్ తెలిపారు. రెంజల్ మండల కేంద్రానికి చెందిన గాలిపల్లి రాజుచారి తన ఫ్యాషన్ ప్రో బైక్‌ను ప్రధాన రహదారి పక్కన నిలిపి ఉంచి వారంతపు సంతకు వెళ్లాడని తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదని అన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి: సీఐ

రెంజల్,సెప్టెంబర్ 8: ప్రజలందరు కలిసి కట్టుగా శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని సీఐ నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని నీలా గ్రామంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రజలందరు సోదరభావంతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని అన్నారు. ప్రతి పండుగను ప్రజలందరు కలిసి కట్టుగా జరుపుకుని స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇతర మతాలను గౌరవిస్తూ అన్ని పండుగను కూడా తారతమ్య బేదాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సాయన్న, పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణ దుకాణంలో చోరీ



భీమ్‌గల్‌లో దొంగలు ధ్వంసం చేసిన కిరాణషాప్ షట్టర్

భీమ్‌గల్, సెప్టెంబరు8: పట్టణ కేంద్రంలో అంగడిబజార్ రోడ్డు మసీదు వద్ద గల దేవరశెట్టి రాజప్రసాద్‌కు చెందిన నిఖిల్ కిరాణ దుకాణంలో చోరీ జరిగింది. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి దుకాణాల మూసివేసి మరుసటి రోజు శనివారం ఉదయం వచ్చే సరికి గుర్తుతెలియని దొంగలు షట్టర్ కింది భాగం ధ్వంసం చేసి లోనికి ప్రవేశించి రూ.5వేల నగదు, వస్తువుల్ని ఎత్తుకెళ్ళినట్టు బాధితుడు అందించిన సమాచారం మేరకు ఘటన జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేష్ తెలిపారు.

## '150 వాహనాల్లో వెళ్లి సీఎంను కలుస్తాం'



వర్నిలో విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

వర్ని,సెప్టెంబరు 8: బాన్సువాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై 150వాహనాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తామని రాష్ట్ర డీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. వర్ని మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడి పని చేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తే రూ.10కోట్ల నిధులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి కోసం ఎస్‌డీఎఫ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం రూ.6.50కోట్లను విడుదల చేస్తే ఆ నిధులను రద్దు చేయాలని ఎమ్మెల్యేగా తనకు ఎలాంటి ప్రాధాన్యత లభించడం లేదంటూ పోచారం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ సురేష్ షెట్కార్‌ల వద్ద అలిగి ప్రొసిడింగ్‌ను రద్దు చేయించడంలో ఆయన వైఖరి స్పష్టం అవుతుందని విమర్శించారు. సమావేశంలో నాయకులు పాత బాలకృష్ణ, రమేష్ రాథోడ్, భజ్యు నాయక్, మోహిన్, రాజు, సతీష్ రెడ్డి, హన్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

● నగర ఇన్‌స్పెక్టర్ నరహరి

ఖిల్లా, సెప్టెంబరు 8: సైబర్ క్రైమ్ మోసాల బారినపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దీనిని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని నగర ఇన్‌స్పెక్టర్ నరహరి తెలిపారు. ఇటీవల కొందరు వ్యక్తులు సాంకేతికతను ఆధారంగా తీసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు తమకు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలను ఆయన తెలిపారు. గుర్తుతెలియని కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో లిఫ్ట్ చేయరాదన్నారు. గుర్తుతెలియని వ్యక్తి అకౌంట్ నెంబర్‌కు డబ్బులు పంపవద్దన్నారు. తెలియని లింక్స్‌పై క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీకు లాభము/నష్టం ఉంది అంటూ అస్సలు నమ్మవద్దని, బ్యాంకు పేరుతో వచ్చే కాల్స్‌ను కూడా పొరపాటున నమ్మవద్దని, ఓటిపి, పిన్ నెంబర్లు, పాస్‌వర్డ్‌లను ఇతరులకు తెలపవద్దని, క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలను ఎవరికీ చెప్పవద్దని, లోన్ యాప్, ఇతర తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా తమ వ్యక్తిగత వివరాలు ఇతరులకు వెళ్లడం ద్వారా ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది. సిబిఐ/ఈడి/ఎన్‌సిబి/ఏసిబిల పేర్లతో వచ్చే కాల్స్ అన్నీ తప్పుడు కాల్స్ అని వీరు ఎవరికి కాల్స్ చేయరని గుర్తుంచుకోవాలన్నారు. వాట్సాప్ డిపిలో ఆఫీసర్స్ లోగో పెట్టుకొని మోసాలకు గురిచేసే అవకాశాలు ఉన్నందున వాటిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని అదే విధంగా మీ కుటుంబ సభ్యులు డ్రగ్, రేప్ కేసులో ఇరుక్కున్నారని చెప్పిన భయపడక ఆ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇతర ఫోన్‌తో సమాచారం తెలుసుకోవాలన్నారు. చాలా మంది తెలియని వ్యక్తుల టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూప్‌లలో జాయిన్ అవుతూ అందులో చాలా మందికి డబ్బులు వస్తున్నాయి, డ్రా చేస్తున్నట్లు చూపిస్తారు. వాటిని సైతం నమ్మకుండా ఒక్క రూపాయి కూడా అందులో పెట్టుబడి పెట్టరాదని తెలిపారు. ఇలా చేయడం ద్వారా సైబర్ నేరాల ఉచ్చు నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత



ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై సాయన్న

రుద్రూరు, సెప్టెంబరు 8 : మండలంలోని రాయకూర్ గ్రామానికి చెందిన అనిల్ పటేల్ సెల్‌ఫోన్ పోగొట్టుకోగా సంబంధిత బాధితుడికి సెల్‌ఫోన్‌ను శనివారం ఎస్‌ఐ సాయన్న అప్పగించారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి సంబంధిత ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైన తమ మొబైల్ దొంగిలించ బడిన, పోగొట్టుకున్న వెంటనే దగ్గరలోని పోలీస్‌స్టేషనులో ఫిర్యాదు చేయాలని, తద్వారా ఈఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా మొబైల్ ఫోన్ వివరాలను నమోదు చేస్తే సంబంధిత స్టేషన్ వారు ఫోనులను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఎస్సై సాయన్న పేర్కొన్నారు.

## వరద నీటిని తొలగించేందుకు చర్యలు

సిరికొండ సెప్టెంబరు 8 : మండల కేంద్రమైన సిరికొండలో గల మాడల్ స్కూల్లో నిలిచిన వరద నీళ్లను తొలగించడానికి కాంగ్రేస్ నాయకులు కాలువ తవ్వించి పైపు వేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సిరికొండ లో గల మాడల్ స్కూలు, ఆడపిల్లల వసతి గృహం ఆవరణలంలో వరద నీళ్ల నిలిచి విద్యార్థులకు ఇబ్బంది కరంగా మారింది. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాలతో సిరికొండకు చెందిన కాంగ్రేస్ నాయకులు దేగం సాయన్న జెసీబీ తెప్పించి కాలువ తవ్వించారు. పైపు వేసి నీళ్ల బయటికి వెళ్లె విదంగా చేశారు. అంతకు ముందు స్కూల్ ప్రక్కన గల రైతు కనగందుల శేఖర్ తో మాట్లాడి నీళ్ల వచ్చిన ఏమనుకోవద్దని నచ్చ చెప్పారు. ముఖ్యంగా వసతి గృహంలో ఉండే ఆడపిల్లలు ఇబ్బంది పడకుండ నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు రవి, జిల్లా కార్యదర్శి ఎర్రన్న, కిసాన్‌ఖేత్ మండల అద్యక్షులు నర్సారెడ్డి, కాంగ్రేస్ పార్టీ మాజీ మండల అద్యక్షులు లింగారెడ్డి, నర్సారెడ్డి, శేఖర్, భాస్కర్‌రెడ్డి, కోల రాజేశ్వర్‌రాజు, తదితరులు ఉన్నారు.

## ధ్యానంతో ప్రశాంతత

ఎడపల్లి, సెప్టెంబర్ 08: ప్రతి ఒక్క మనిషి శ్వాస మీద ధ్యాసపెట్టి ధ్యానం చేసి శాఖాహారం భుజించడం వల్ల ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటారని మహేశ్వర పిరమిడ్ ట్రస్ట్ వ్యక్తిగత సహాయకులు దామోదర మహాస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరణ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దామోదర మహాస్వామి మాట్లాడుతూ కుర్నాపల్లి గ్రామంలో శాఖాహార ర్యాలీకి విశేష స్పందన వచ్చిందని, మారుమూల గ్రామాల్లోని ప్రజలు సైతం ధ్యానం చేస్తూ ఎంతో ఆనందంగా ఉంటున్నారన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో శ్వాసమీద ధ్యాసతో ధ్యానం చేసి శాకాహారం భుజించి ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి క్రిష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు విశ్రాంత జిల్లా పంచాయితీ అధికారి బొడ్డు దయానంద్, కోశాధికారి సుఖాల లక్ష్మన్, నల్ల గంగారెడ్డి, డాక్టర్ అమరవాజీ శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, పరిగి మోహన్, కొండ యాదయ్య ఉన్నారు.



కుర్నాపల్లిలో శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# భర్తను హత్యచేసిన భార్య

● లింగంపేట్‌లో ఘటన
● మద్యానికి బానిసైన మృతుడు

లింగంపేట, పిట్లం, సెప్టెంబర్ 8 : లింగంపేట మండలంలోని మాలోత్‌తండాకు చెందిన బాదావత్ లాల్‌సింగ్ (44)ను అతని భార్య సుశీల పిట్లం మండలంలోని సిద్దాపూర్‌తండాలో హత్య చేసినట్లు కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పిట్లం పోలీసులు కేసునమోదు చేశారు. విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. లాల్‌సింగ్ ఆటోనడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు ఫైనాన్స్ కట్టకపోవడంతో ఆటోను ఫైనాన్స్‌వారు తీసువెళ్లారు. దీంతో కూలీ పని చేసుకుంటు బతుకుతున్నాడు. కాని వచ్చిన డబ్బులతో మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో భార్య సుశీల శుక్రవారం భర్తకు తమ తల్లిగారి ఇంటి వద్ద డబ్బులు రుణం ఇప్పిస్తానని చెప్పి తల్లిగారి ఊరైన సిద్దాపూర్‌కు తీసుకువెళ్లింది. అక్కడ సుశీల సోదరుడు, మరోవ్యక్తితో కలిసి భర్తకు ఫుల్‌గా మద్యం తాగించి హత్య చేసి శవాన్ని గోనేసంచిలో పెట్టి అక్కడే నీటి గుంతలో పారవేశారు. శనివారం అందరితో కలిసి వినాయక చవితి పండుగను జరుపుకుంది. ఆదివారం ఉదయం తన భర్త కనిపించడంలేదని తండావాసులకు చెప్పడంతో తండావాసులు శుక్రవారం నీవే తీసువెళ్లి ఏం చేశావని ప్రశ్నించగా చెప్పక పోవడంతో ప్రశ్నించగా హత్య చేసినట్లు ఒప్పుకుందని విషయన్ని లింగంపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పిట్లం పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని సోదరుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. భార్య సుశీల, సుశీల సోదరుడు, మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుపు తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతుడు లాల్‌సింగ్

## మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన డీసీసీబీ చైర్మన్

వేల్పూర్, సెప్టెంబరు8: ఇటీవల టీపీసీసీ అధ్యక్షునిగా నియామితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. తమ నియోజకవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్నిక కావడంతో అభినందనలు తెలియాజేశారు.

**డొంకేశ్వర్ :** టీపీసీసీ అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆదివారం భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువ పూలమాలలతో సత్కరించారు. పీసీసీ అధ్యక్షునిగా కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరెస్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అనంత్‌రావు, గోపాల్‌నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, వేముగంటి రాజేశ్వర్, అరిగేల జనార్ధన్ ఉన్నారు

**ధర్పల్లి :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియామకమైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోగల ఎమ్మెల్యే క్వాటర్స్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గానికి టిపిసిసి అధ్యక్ష పదవి కేటాయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువ, పుష్పగుచ్చంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, లాలాగౌడ్ శ్రీనివాస్‌గౌడ్, సుద్దపల్లి రాజుగౌడ్, సతీష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

**మెండోర:** తెలంగాణ నూతన టీపీసీసీ అధ్యక్షునిగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ప్రకటనతో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయంగా ఎంతో అభివృద్ధి ఉన్నతి సాధించాలని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండోజి రవి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ఖిల్లా, సెప్టెంబరు 8: మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ప్రమాదవశాత్తు బురదలో చిక్కుకొని మృతి చెందిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన సంత్ పాలే జ్యోతిరాం (54) మద్యం మత్తులో ఉండి ఖానాపూర్ శివారులోగల పొలం పక్కన కాలువ ద్వారా ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి బురదలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి రూరల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. మృతుని భార్య సంత్ పాలే మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆరీఫ్ తెలిపారు.

## ఘర్షణ పడిన ముగ్గురిపై కేసు నమోదు

సిరికొండ సెప్టెంబరు 8 : సిరికొండ గ్రామంలో పారిపల్లి బినిల్‌రెడ్డిపై దాడి చేసిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.రామ్ తెలిపారు. మైలారం గ్రామానికి చెందిన సంపత్,చిన్నారెడ్డి, హాస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన నవదీప్‌రెడ్డి తాగిన మైకంలో సిరికొండ గ్రామానికి చెందిన బినిల్‌రెడ్డితో ఉన్న పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని ఇంటికి వెళ్లి కొట్టారని ఎస్సై చెప్పారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో దురుసుగా ప్రవర్తించినందుకు కూడ మరోక కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్ చెప్పారు.

## దొన్కల్‌లో వ్యక్తి అదృశ్యం

మోర్తాడ్, సెప్టెంబరు 8: మండలంలోని దొన్కల్ గ్రామానికి చెందిన కాష ఎర్ర గంగారాం అదృశ్యమైనట్టు ఎస్సై విక్రం తెలిపారు. ఈనెల 7న ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళి పోయి ఇంత వరకు రాలేదని ఎస్సై తెలిపారు. గంగారాం పెద్ద కొడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. కాష ఎర్ర గంగారాం ఆచూకి తెలిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

ధర్పల్లి, సెప్టెంబరు 8: మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన లింబాద్రి (49) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన లింబాద్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఆయన చెప్పారు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కోటగిరి,సెప్టెంబర్ 8: పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో శంకరి మారుతి ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో శనివారం దగ్ధమైంది. ఈ ఘటనలో రెండు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర వస్తువులు, 1.50లక్షల రూపాయల నగదు, రెండు తులాల పుస్తెల తాడు, 10తులాల పట్ట గొలుసులు, పట్టాపాసు బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బట్టలు, వంట సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సంఘటన స్థలాన్ని పోతంగల్ తహసీల్దార్ మల్లయ్య పరిశీలించి పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబానికి 5వేల రూపాయల నగదు, 25కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ముజాయిద్ గ్రామస్థులు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేసిన అధికారులకు సన్మానం

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు8: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పలువురి అధికారులను సన్మానించారు. ఏడేళ్ళ పాటు వ్యవసాయ విస్తీర్ణాధికారిగా పనిచేసి బదిలీపై వెళ్ళిన శరత్‌చంద్రను ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు పొందిన సుకన్యను, బదిలీపై వచ్చి ఏఈవోను వారు సన్మానించారు. గత కొన్నేళ్లుగా గ్రామానికి అందిం చిన సేవలను గుర్తించి సన్మానించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వీడీసీచైర్మన్ సాయిరెడ్డి, సభ్యులు భోజన్న, సాయిరెడ్డి, ప్రతాప్, గంగాధర్, రమేష్, మాజీసర్పంచ్ బండమీది గంగాధర్, మాజీఎంపీటీసీ యాల్ల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సుఢీకొని ఒకరికి గాయాలు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 8:మండలకేంద్రంలో స్థానిక బస్టాండ్‌లో బస్సుఢీకొని మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు గంగాధర్ తీవ్రంగా గాయపడ్డాడు మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను 108 అంబులేన్స్‌లో ఆర్మూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బషీరాబాద్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు గత రేండు రోజులగా అనారోగ్యం తో బాధపడుతు మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి వెల్లేనిమిత్తం తన తల్లి విమలతో కలిసి కమ్మర్‌పల్లి బస్టాండ్‌కు చేరుకున్నాడు. అప్పుడే వచ్చిన హుజేరాబాద్ డిపోకు చెందిన టిఎస్02యూసి5సి నెంబర్ బస్సు రావడంతో బస్సుఎక్కేప్రయత్నంలో అదుపుతప్పి బస్సుముందు టైరు కిందపడి కాలు విరిగింది. సమచారం మెరకు కమ్మర్‌పల్లి పోలీసలు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రారంభమైన అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

ముప్కాల్, సెప్టెంబరు8: ఉమ్మడి బాల్కొండ మండల అంతర్ పాఠశాల కబడ్డీ క్రీడా పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముప్కాల్ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో అండర్ -14 బాలికల కబడ్డీ పోటీలు తలపడగా స్థానిక ఎస్సై రజనీకాంత్ ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో బాల్కొండ, ముప్కాల్, మెం డోర మండలాల క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గంగాధర్, పీడీ రాజ్‌కుమార్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమి సభ్యులు, అయా పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

● రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు8: రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించి తోడ్పాటునందించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇటీవల రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలు సౌకర్యం కేసీసీ పాస్‌బుక్‌లను అందజేశారు. ఇటీవల ఇఫ్కో డైరెక్టర్‌గా ఎన్నికైన మార గంగారెడ్డిని పాలకవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నవీన్‌రెడ్డి, ఈవో శ్యామ్, డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకానిక్ అవార్డు అందుకున్న ఏర్గట్ల ఉపాధ్యాయుడు

ఏర్గట్ల, సెప్టెంబరు 8: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో భౌతిక రసాయ శాస్త్ర ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి తెలిపారు. ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేష్ ఆధ్వర్యంలో గుంటూర్‌లో నిర్వహించిన ఈ అవార్డుల్లో రాజశేఖర్ 2024 సంవత్సరానికి అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు.

## మటన్ ముక్కల కోసం ఘర్షణ : పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

లింగంపేట, సెప్టెంబర్ 8 : మండల కేంద్రంలో అదివారం నిర్వహించిన విందులో మటన్ ముక్కల విషయంలో బందువులు ఒకరిపై ఒకరు ఘర్షనకు దిగి దాడులు చేసుకున్నారు. విందులో మటన్ ముక్కలు తక్కువ వేశారని గొడవ పడగా గొడవ కాస్త పెద్దదిగా మారి ఇరు వర్గాలు దాడులకు పాల్పడ్డారు. దాడిలో పలువురికి గాయాల య్యాయి. దీంతో గాయపడ్డవారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఇరువర్గాలను సముదాయించారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

గాంధారి, సెప్టెంబరు 8: గాంధారి మండల కేంద్రానికి చెందిన సయ్యద్‌అలీ (40) నీట మునిగి మృతిచెందినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. గాంధారిలోని పోచమ్మ రేవులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతుండగా అతనికి ఫిట్స్ రావడంతో నీళ్లలో పడి మృతిచెందాడు. ఇంటికి ఎంతకు రాకపోయేసరికి అతని అన్న సయ్యద్ సలీం, భార్య రిహానా బేగం రేవులో వెతకగా నీటిలో మృతిచెంది ఉన్నాడు. మృతుని భార్య రిహానా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

కామారెడ్డిటౌన్, సెప్టెంబరు 8: కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బోధించేందుకు అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ తెలిపారు. ఇందులో తెలుగు 2, హిందీ 1, ఇంగ్లీష్ 2, పొలిటికల్ సైన్స్ 1, కామర్స్ 1, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ 1, ఫారెస్ట్రీ 2, జువాలజీ 1, మ్యాథమెటిక్స్ 1, ఫిజిక్స్ 1, పీజీ సోషల్ వర్క్ 2 పోస్టుల దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు, సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పీజీ పాసై ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం సరిపోతుందని తెలిపారు. పీహెచ్‌డీ/నెట్/సెట్/బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం నుంచి ఈనెల 12 వరకు సాయంత్రం 4 గంటల వరకు తమ దరఖాస్తులు కళాశాల పనివేళల్లో కళాశాలలో అందజేయాలని తెలిపారు. ఇంటర్వ్యూను ఈనెల 13 న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఉంటుందని తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు

బిచ్కుంద, సెప్టెంబరు 8: మండల కేంద్రంలోని ఆరోవార్డులో గల మోచి జయమ్మ నివాసం శనివారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరారు.

## బీర్కూర్‌లో వాటర్ ట్యాంకర్ బోల్తా

● డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

బీర్కూర్, సెప్టెంబరు 8 : బీర్కూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బీర్కూర్‌లో 15 రోజులుగా భగీరథ నీరు సరఫరా కావడం లేదు. దీంతో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ వారు తమ వాటర్ ట్యాంకర్ ద్వారా గ్రామంలో నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో వాటర్ ట్యాంకర్ గురుకుల పాఠశాల సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ హన్మంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతడిని ఆసుపత్రికి తరలించారు.

## బాలుడిని కరిచిన పిచ్చికుక్క

బీర్కూర్, సెప్టెంబరు 8 : బీర్కూర్ మండల కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆదివారం బీర్కూర్‌కు చెందిన ఓ బాలుడు రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా ఒక పిచ్చికుక్క కాటు వేసింది. ి. అనంతరం ఆ బాలుణ్ణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. గ్రామంలో కుక్కలు విపరీతంగా పెరిగాయని, వాహనదారులు, పాదాచారులపై దాడి చేసి గాయ పరుస్తున్నాయని స్థానికులు తెలిపారు. కుక్కల నియంత్రణకు గ్రామ పంచాయతీ వారు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, సెప్టెంబరు 8: నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహ పంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

## ఏకగ్రీవంగా అంబేద్కర్ కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 8 : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఎల్లారెడ్డి డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులుగా మర్లు సాయిబాబా, ఉపాధ్యక్షులుగా పర్మల్ల రాజు, దత్తు, చినూర్ సాయిలు, ప్రధాన కార్యదర్శిగా జీవన్, కోశాధికారిగా ఆర్.సాయిబాబులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎన్ని పదవులు ఖాళీగా ఉన్నాయని వాటికి త్వరలో ఎన్నుకుంటామని ఇన్‌చార్జి బిట్ల సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అట్కారి బబ్లు తెలిపారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా డివైడర్


ప్రమాదకరంగా ఉన్న డివైడర్

సదాశివనగర్,సెప్టెంబరు 8: మండలంలోని పద్మాజీవాడి ఎక్స్‌రోడ్డు వద్ద జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటికీ బాన్సువాడ వెళ్లే రహదారిలో డివైడర్‌ను తొలగించకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిజామాబాద్ వైపు నుంచి వచ్చిన వాహనాలు బాన్సువాడ వెళ్లడానికి 20 మీటర్ల రాంగ్‌రూట్ తీసుకుని బాన్సువాడ వెళ్లాల్సి వస్తుంది. ఏ మాత్రం అశ్రద్ధ చేసిన డివైడర్‌కు తలగడం లేదా ఇతర వాహనాలు ఢీకొనడం తరచూ జరుగుతున్నాయని స్థానిక గ్రామస్తులు తెలుపుతున్నారు. పలుమార్లు కాంట్రాక్టర్‌కు డివైడర్‌ను తొలగించాలని చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు.

# కొలువైన గణనాథుడు


కామారెడ్డిలో వినాయకుడికి పూజలు

బిచ్కుంద,సెప్టెంబరు 8: వినాయక చవితి సందర్భంగా శనివారం ప్రతి ఇంటిలో గణనాథులు ఘనంగా పూజలు అందుకున్నాయి. మండలంలో వినాయక చవితికి 155 మండపాలు ఏర్పాటైనట్లుఎస్‌ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. మండపాల వద్ద జూదం ఆడకూడదని ఆడితే కేసులు నమోదుచేస్తామని తెలిపారు. కొలువుదీరిన గణనాథుల వద్ద ఆదివారం బండాయప్ప మఠసంస్థాన్‌లో పీఠాధిపతి సోమలింగ శివాచార్యులు వినాయకునికి పూజలు నిర్వహించగా ఆయాచోట్ల పూజరులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. శివపుత్ర గణేష్ మండపం వద్ద వచ్చిన భక్తులకు నిర్వహకులు అన్నదానం నిర్వహించారు.

**లింగంపేట** : లింగంపేట మండలంలో శనివారం వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇంటింట ఘనంగా వినాయకుని ప్రతిష్ఠించుకుని పూలు, ఆకులతో అందంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఉండ్రాళ్ల పాయసంతో వినాయకుని నైవేద్యం సమర్పించారు. మండలంలోని గ్రామ గ్రామాన, వీధి వీధిలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి పిల్లలు, పెద్దలు అందరు భారి వర్షంలోను వర్షాన్ని లెక్కచేయకుండా వినాయకునికి భోభాయాత్ర నిర్వహించి మండపాల్లో ప్రతిష్ఠించి భక్తి శ్రద్దలతో పూజలు చేస్తున్నారు.

**భిక్కనూరు** : భిక్కనూరు మండలవ్యాప్తంగా వినాయక చవితి పండుగను మండల ప్రజలు శనివారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి ప్రజలు ఇళ్లల్లో వినాయకుడిని ప్రతిష్ఠించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడికి ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వేళల్లో మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్నిగ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించేందుకు ప్రత్యేకంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేసి వాటిని తీరొక్కపూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా పోటాపోటీగా ముస్తాబు చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో గణనాథులను డప్పుచప్పుళ్ల, సౌండ్ మధ్య ఊరేగించి ముస్తాబు చేసిన మండపాలలో స్వామివారిని ప్రతిష్ఠించగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను స్వామివారికి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. కాగా అన్ని గ్రామాలు, వీధులు గణనాథుడి నామసర్మణతో మారుమ్రోగగా, ఆయా గణేష్ మండపాల వద్ద యువతీ,యువకులు ప్రత్యేకంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండలప్రజలు ఎక్కువగా ఇళ్లలో, మండపాల్లో ఈ సంవత్సరం మట్టి గణనాథులకే ప్రాధాన్యం ఇచ్చారు.


బీర్కూర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న దృశ్యం

**ఎల్లారెడ్డి** : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు గ్రామాలలో శనివారం ప్రజలు వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ పద్ధతులతో మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటుచేసుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపాల వద్దకు గణపతి విగ్రహాలను తీసుకెళ్లి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో చిన్నలు, పెద్దలు తేడా లేకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకున్నారు.

**సదాశివనగర్** : మండలంలో వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా భారీ సెట్టింగ్‌లతో వినాయక మండపాలను ఏర్పాటుచేసి సాయంత్రం వినాయక విగ్రహాలను పెట్టారు. పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

**బీర్కూర్** : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శనివారం బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు మేకల గాలయ్య, సభ్యులు విఠల్, సంతోష్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్ మండలంలో వినాయక చవితి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తమ ఇళ్ళల్లో వినాయకుణ్ని ప్రతిష్ఠించి భక్తి శ్రద్దలతో పూజలునిర్వహించారు. ఇదిలా ఉండగా గ్రామ గ్రామాన వీధి వీధిన గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. అందంగా అలంకరించి, గణపయ్యలను ప్రతిష్ఠించారు. వేలాది మంది భక్తులు మండపాలకు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**మద్నూర్** : ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో భక్తి శ్రద్దలతో గణనాథుల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో చిన్న, పెద్దా సుమారు 500 వరకు గణేష్ మండపాలు ఉన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. శనివారం వినాయక చవితిని పురస్కరించుకుని గణనాథులను బ్యాండ్ మేళాలతో భాజ భజంత్రీలతో ఊరేగింపుగా తీసుకెళ్ళి మండపాలలో ప్రతిష్ఠించారు. పది రోజుల పాటు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వినాయక సమితి సభ్యులు మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించాలని, అశ్లీలమైన పాటలను, డ్యాన్సులను చేయకుండా ధ్యానం, భజన కోలాటాల ద్వారా గణనాథులను నిమజ్జనానికి తీసుకెళ్లాలని సూచించారు. మండపాల వద్ద భక్తితో కూడిన పాటలు వేయాలని సూచించారు. అప్రమత్తంగా ఉండి మండపాలలో పూజలు నిర్వహించాలని కోరారు.

**నసురుల్లాబాద్**: నసురుల్లాబాద్ మండలంలో ఆయా గ్రామాలలో శనివారం మండపాల వద్ద గణనాథునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు సైతం మండపాల వద్ద వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.


భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో మట్టి వినాయకుడికి పూజలు...


నసురుల్లాబాద్‌లో కొలువు దీరిన గణనాథుడు

## కల్వర్టు పనులు చేపట్టిన యువకులు

రామారెడ్డి,సెప్టెంబరు 8:రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మవాగు వద్ద కల్వర్టు పనులను ఆదివారం స్థానిక యువకులు జేసీబీ సహాయంతో పూర్తిచేశారు. రామారెడ్డి-కామారెడ్డి ప్రధాన రోడ్డుపై కల్వర్టు తెగిపోవడంతో రెండు మండలాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎర్పడుతున్నాయి. దీంతో స్థానిక యువకులు జేసీబీతో పైపులు వేసిన వాటిపైపూడిక మట్టి వేసి రాకపోకలు పునరుద్ధరించారు.

## 'గ్రామాభివృద్ధికి సహకరించాలి'

భిక్కనూరు, సెప్టెంబరు 08: భిక్కనూరు గ్రామ అభివృద్ధికి అన్నికులసంఘాలు, అన్నివర్గాల ప్రజలు సహకరించాలని భిక్కనూరు అఖిలపక్షం నాయకులు అన్నారు. ఆదివారం భిక్కనూరు క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భిక్కనూరు పట్టణంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పీతిరివాగు పక్కన పాత 44వ జాతీయరహదారిని ఆనుకుని 10గుంటల భూమిని కొనుగోలు చేయ్యడం జరిగిందన్నారు. కానీ కొందరు ఈ మధ్యకాలంలో ఈ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని, ఆ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. 10గుంటల భూమిని వదిలేసి మిగిలిన భూమిలో ఏమైనా చేసుకోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిపక్షం నాయకులు లింబాద్రి, నర్సింహారెడ్డి, తునికి వేణు, దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, భూమయ్య, మహిపాల్‌రెడ్డి, సుబ్బారావు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న స్థానికులు

బీర్కూర్, సెప్టెంబరు 8 : బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం గోవుల అక్రమ రవాణాను స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. కోటగిరి మండలానికి చెందిన వ్యక్తులు శనివారం రాత్రి వ్యాన్ తీసుకుని బీర్కూర్‌కు వచ్చారు. బీర్కూర్‌కు చెందిన ఒక వ్యక్తి వద్దకు వెళ్లి అతడి వద్ద ఉన్న గోవులను కొనుగోలు చేశారు. రాత్రివేళలో గోవులను వ్యానులో ఎక్కించి తరలించేందుకు ప్రయత్నించారు. కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదు. ఆదివారం ఉదయం వ్యానులో గోవులను తరలిస్తుండగా స్థానికులు గమనించి వ్యాన్‌ను అడ్డుకున్నారు. గోవులను ఎక్కడికి తరలిస్తున్నారని గ్రామస్తులు వ్యానులో ఉన్న దళారీని నిలదీశారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారి చెప్పడంతో గోవులను విక్రయించిన వ్యక్తిని పిలిపించి గ్రామస్తులు ప్రశ్నించారు. గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని దళారికి డబ్బులు ముట్టచెప్పి గోవులను యజమానికి అప్పగించారు. కన్న తల్లి లాంటి గోవులను గోవధశాలకు తరలించే దళారులకు విక్రయించకూడదని గ్రామ పెద్దలు హితవు చెప్పారు. గోవులను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోసారి గోవులు కొనుగోలు చేయడానికి వచ్చినా, అక్రమంగా తరలించినా తగిన గుణపాఠం చెబుతామని గ్రామ యువకులు దళారిని హెచ్చరించారు.

## నిండుకుండలా కౌలాస్ ప్రాజెక్ట్


కౌలాస్‌నాలా ప్రాజెక్ట్

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 08: జుక్కల్ మండంలోని సావర్‌గాం గ్రామం వద్ద గల కౌలాస్ నాలా ప్రాజెక్ట్ పై భాగంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు రావడంతో ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. ప్రాజెక్ట్ నీటిమట్టం 458.00 మీటర్లు కాగా, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 457.65 మీటర్ల నీటి మట్ట నిలువ ఉన్నట్లు ఏఈఈ రవిశంకర్ తెలిపారు. ఇక 1.234 టిఎంసిలకు గాను 1.152 టిఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరడంతో అధికారులు ఆదివారం తెల్లవారు జామున నుండి ఉదయం వరకు 1 గేట్ ఎత్తి 280 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఆ తర్వాత ఇన్‌ఫ్లో తగ్గడంతో గేటు మూసివేశారు. గత వారం పదిహేను రోజుల వరకు ప్రాజెక్ట్‌లో నీరులేక బోసిపోయిన కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ ప్రస్తుతం వరదనీరు రావడంతో నిండుకుండలా మారింది. ఒకవేళ రాత్రి సమయంలో ఇన్‌ఫ్లో వస్తే ప్రాజెక్ట్ గేట్లు విప్పుతామని ఏఈఈ రవిశంకర్ తెలిపారు

## ఎల్లారెడ్డిలో ఘనంగా తీజ్


పాల్గొన్న తండావాసులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 8 : మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి తండా, బాలాజీనగర్ తండా, లింగారెడ్డిపేట్ తండాలకు చెందిన గిరిజనులు తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆచారం, సంప్రదాయం ప్రకారం గోధుమలను తొమ్మిది రోజులు బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతి రోజు సాయంత్రం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి సంతోషంగా నృత్యాలు చేశారు. తొమ్మిదో రోజు పూర్తయ్యే నాటికి మొలకల్లో కొన్నింటినీ గిరిజన పెద్దల తలపాగాల్లో వేసి మిగిలిన వాటిని సమీపంలోని చెరువులో వదిలారు.

## జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 08: జుక్కల్ మండలంలోని బిజ్జల్‌వాడి గ్రామానికి చెందిన వాగ్మరే మారుతి(40) జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన ఒకటి చోటు చేసుకుంది. జుక్కల్ ఎస్‌ఐ భువనేశ్వర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...... బిజ్జల్‌వాడీ గ్రామానికి చెందిన మారుతికి గత పది సంవత్సరాల కిందట వివాహం జరిగి, విడాకులు కూడ అయ్యాయని తెలిపారు. మారుతి తన సోదరుడితో కలిసి నిజామాబాద్‌లో హమాలి పనిచేసుకునేవాడని, గత కొద్ది రోజుల కిందట స్వగ్రామానికి వచ్చిన మారుతి జీవితంపై విరక్తి చెంది హంగర్గా గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుని సోదరుడు యాదవ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### డీజేలకు అనుమతి లేదు

గాంధారి, సెప్టెంబరు 8: వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద, నిమజ్జనం చేసే సమయంలో డీజేలకు అనుమతి లేదని ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. గాంధారి మండలంలోని గ్రామాలలో వినాయక మండపాల నిమజ్జనం రోజు ఎట్టిపరిస్థితుల్లో అనుమతించమని ప్రజలు సహకరించాలని కోరారు. మండపాల వద్ద 24 గంటల పాటు ఎవరో ఒకరు ఉండాలని తెలిపారు. పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

## లింగంపేటలో నేలకూలిన చెట్లు

**లింగంపేట** : లింగంపేట మండలం మాలోత్ సంగ్యా నాయక్‌తండాలో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో వర్షానికి గ్రామంలోని వృక్షం, విద్యుత్‌స్తంభాలు నేలకూలాయి. భారీ వర్షం రాత్రి కావడంతో రోడ్డుపై ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వృక్షం మాలోత్ రెడ్యానాయక్ ఇంటిపై పడడంతో పాక్షికంగా ఇల్లు కూలిపోయినట్లు మాజి ఎంపీటీసీ విఠల్ తెలిపాడు. రోడుపై విద్యుత్ స్థంబాలు విరిగి పడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు విద్యుత్ నిలిపి వేశారని వారు తెలియజేశారు. అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.

**ఎల్లారెడ్డి** : ఎల్లారెడ్డిలో శనివారం రాత్రి ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి లోతట్టు ప్రాంతాలలో ఉన్న రోడ్లు జలమయయ్యాయి. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో పలు ఇళ్ళలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. అధికారులు స్పందించి ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో లోతట్టు ప్రాంతాలలో ఉన్న కాలనీల సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు పేర్కొంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**భిక్కనూరు** : మండలకేంద్రానికి చెందిన గోసు లక్ష్మీకి చెందిన నివాసపు ఇళ్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆదివారం న్యాయవాది రాజాబాబుగౌడ్ భారతీ ఫౌడేషన్ తరుపున తక్షణసాయం కింద రూ.5వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను ముమ్ముందు కొనసాగిం చనున్నట్లు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ లక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని భిక్కనూరుకు చెందిన 20మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 08: మండలం గుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పెద్ద కొడప్‌గల్ ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. శనివారం రాత్రి మండలం గుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలియడంతో సిబ్బందితో కలిసి వెళ్లి మంజీరా నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం ఇసుక ట్రాక్టర్లను తహసీల్దార్‌కు అప్పగించడం జరిగిందని తెలిపారు.



## సినిమా గైడ్ కామారెడ్డి



| కామారెడ్డి | | బాన్సువాడ | |
|---|---|---|---|
| శాంతి | సరిపోదా శనివారం | మహేశ్వరి | సరిపోదా శనివారం |
| దర్శన్ | ది గ్రేడెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ | వెంకటేశ్వర | తంగలాన్ |
| ప్రియా 35 | 35 (2024) | | |

## చికెన్ ధరలు

| రకం | | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|---|
| సుగుణ (కిలో) | : | 120 | 150 | 180 |
| వెన్‌కాబ్(కిలో) | : | 130 | 160 | 190 |